**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 17.06.2024** **సమయం 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. పశ్చిమ బెంగాల్ లో ఈ ఉదయం జరిగిన ఘోర రైలు ప్రమాదంలో అయిదుగురు మరణించారు. 30 మంది గాయపడ్డారు.

2. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పి ఎం కిసాన్ పథకం కింద 17వ వాయిదా మొత్తాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు వారణాసిలో విడుదల చేస్తారు.

3. ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

4. మహిళా క్రికెట్లో భారత్ సౌతాఫ్రికా దేశాల మధ్య మూడు మ్యాచ్ల వన్డే క్రికెట్ సిరీస్ లో మొదటి మ్యాచ్ లో భారత్ 143 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-----------

**TRAIN ACCIDENT:**

పశ్చిమ బెంగాల్ లో ఈ ఉదయం జరిగిన ఘోర రైలు ప్రమాదంలో అయిదుగురు మరణించారు. 30 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. న్యూ జల్ పాయిగురి వద్ద ఒకే పట్టాల మీద ప్రయాణిస్తున్న గూడ్స్ రైలు, కాంచన్ జంగా ఎక్స్ప్రెస్ రైలును ఈ ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. గూడ్స్ రైలు సిగ్నల్ దాటి దూసుకుని వచ్చి ఢీ కొట్టడంతో, కాంచన్ జంగా ఎక్స్ప్రెస్ రైలులో రెండు బోగీలు పట్టాలు తప్పాయని డార్జిలింగ్ అదనపు ఎస్పీ అభిషేక్ రాయ్ చెప్పారు. ఉత్తర బెంగాల్ లో ఈశాన్య సరిహద్దు రైల్వే మండలంలో అతి ఎక్కువ రైళ్ల రాకపోకలు ఉండే New Jalpaiguri stationకి 11 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. అగర్తలా నుంచి వస్తున్న ఈ రైలు, కోల్కతా కి వెడుతున్నట్లు తెలుస్తోంది. రైల్వే శాఖ సహాయ రక్షణ చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలో ఆసుపత్రులకు తరలిస్తోంది. (NSD)

-----------------

PM KISAN:

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పిఎం కిసాన్ పథకం కింద 17వ వాయిదా మొత్తాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు వారణాసిలో విడుదల చేస్తారు. తొమ్మిది కోట్ల 26 లక్షల మంది రైతులకు 20 వేల కోట్ల రూపాయలకు పైగా నగదును ప్రత్యక్షంగా బదిలీ చేయనున్నారు. ఇంత వరకు పీఎం కిసాన్ పథకం కింద 11 కోట్ల అర్హత గల రైతు కుటుంబాలు మూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి స్వయం సహాయక బృందాలకు చెందిన 30 వేల మంది కృషి సఖి మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారు. రేపు, ఎల్లుండి ప్రధానమంత్రి ఉత్తర్ ప్రదేశ్, బీహార్ సందర్శించనున్నారు. రేపు సాయంత్రం దశాశ్వమేధ ఘాట్ లో గంగ హారతిని తిలకించిన అనంతరం ప్రధానమంత్రి కాశీ విశ్వనాథుడు ఆలయంలో పూజలు చేస్తారు. 19వ తేదీ ఉదయం

ప్రధానమంత్రి నలందలో పురాతన శిల్ప కళ ప్రదేశాలను సందర్శిస్తారు. అనంతరం నలందా విశ్వవిద్యాలయం క్యాంపస్ ను బీహార్ లోని రాజగిర్ లో ప్రారంభిస్తారు. (NSD)

-----------------

AMIT SHAH:

మణిపూర్లో భద్రత పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ సాయంత్రం న్యూఢిల్లీలో ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు సైన్యం తదితర భద్రతా దళాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారు. (NSD)

-----------------

BENGAL POLL VIOLENCE:

పశ్చిమ బెంగాల్లో లోక్సభ ఎన్నికల సమయంలో జరిగిన హింసకాండ అనంతరం పరిస్థితిని సమీక్షించేందుకు భారతీయ జనతా పార్టీ కేంద్ర బృందం నిన్న కోల్కతా చేరుకుంది. లోక్సభ ఎన్నికల అనంతరం తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరిగిన నేపథ్యంలో సీనియర్ నాయకులు రవిశంకర్ ప్రసాద్ విప్లవ కుమార్ దేవ్తో సహా నలుగురు సభ్యుల బిజెపి బృందం కోల్కతా వెళ్ళి ఎన్నికల హింసకాండ బాధితులను కలుసుకుంది. ఈ బాధితులకు బిజెపి తన రాష్ట్ర కార్యాలయం సమీపంలో ఒక ఇంట్లో ఆశ్రయం కల్పించారు. పశ్చిమ బెంగాల్లో పంచాయతీ ఎన్నికల సమయంలోనూ, 2021 శాసనసభ ఎన్నికల సమయంలో కూడా ఇదేవిధంగా హింస జరిగిందని, ఇప్పుడు మళ్లీ పునరావృతం అవుతోందని రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. (NSD)

-----------------

**NEET PRADHAN:**

వైద్య విద్య కోర్సులో ప్రవేశాలకు ఉద్దేశించిన నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు తెలిస్తే జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ లో బాధ్యులైన అధికారులను విడిచి పెట్టే ప్రసక్తి లేదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. ఒడిశాలోని సంబల్పూర్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.... రెండు చోట్ల ఈ నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు తెలియవచ్చిందని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంలో ఆందోళన చెందుతోందని దీనికి బాధ్యులైన వారిని విడిచి పెట్టే ప్రసక్తి లేదని ఆయన చెప్పారు. (NSD)

-----------------

India - US
భారత్ అమెరికా మధ్య క్రిటికల్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై రెండవ వార్షిక సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది.ఈ రెండు రోజుల సమావేశంలో జాతీయ భద్రత సలహాదారు ajit దోవల్, అమెరికా భద్రత సలహాదారు jake sullivan ఇరుదేశాల వ్యూహాత్మక సంబంధాలపై సమీక్షిస్తారు.2023 జనవరి 31న వాషింగ్టన్ సమావేశంలో చర్చించిన అన్ని ప్రాజెక్టులపై సమగ్ర సమీక్షను చర్చిస్తారని అధికార వర్గాలు తెలిపాయి . తేజస్ మార్క్ 2 యుద్ధ విమానాలకు సంబంధించిన GE-414 జెట్ ఇంజన్ల సాంకేతిక పరిజ్ఞాన బదిలీ పై కూడా చర్చిస్తారు.కొత్త ద్వైపాక్షిక రక్షణ పారిశ్రామిక సహకారం అభివృద్ధిపై దోవల్,sullivan చర్చించే అవకాశం ఉంది. భారత్ లో ఒక స్థితిస్థాపకమైన సెమీ కండక్టర్ supply chain నిర్మాణానికి భారత్ - అమెరికా సంయుక్తంగా అన్వేషిస్తాయి. (NSD)

-----------------

**DEEP SEA MISSION:**

సముద్రం లోతుల్లో జీవ, ఖనిజ వ్యవస్థలను కనుగొనే deep sea mission ప్రారంభించే ఆరవ దేశంగా భారత్ త్వరలో ఆవిర్భవిస్తుందని భూ విజ్ఞాన శాస్త్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను చర్చించేందుకు న్యూ ఢిల్లీ లో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ, Deep Sea missionలో

ప్రగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సముద్రం పైన జీవనోపాధి కోసం ఆధారపడే వారికి సాధికారత కల్పించేందుకు blue ఎకానమీ సాధించాలని ఆయన అన్నారు. సముద్రం లోతుల్లోకి యాత్ర కేవలం ఖనిజాల అన్వేషణ కోసమే కాదనీ, సముద్ర జీవ పర్యావరణ వ్యవస్థలను పరిశీలించి, వాటి పరిరక్షణకు, వాతావరణంలో మార్పులకు పరిష్కారాలు కనుగొనడం కూడా ఉందని మంత్రి చెప్పారు. (NSD)

-----------------

AMARNATH YATRA

ఈ ఏడాది అమర్ నాథ్ యాత్రకు వెళ్ళేవారికి హెలికాప్టర్ సౌకర్యం ప్రారంభమైంది. వార్షిక అమర్ నాథ్ యాత్రకి Baltal, Pahalgamమార్గాల ద్వారా హెలికాప్టర్ సేవను శ్రీ అమర్నాథ్ దేవస్థామ్ బోర్డు ఈ ఏడాది ప్రారంభించింది.జూన్ 29 న ప్రారంభమయ్యే అమర్నాథ్ యాత్ర 52 రోజుల పాటు సాగుతుంది. ఆగస్ట్ 19 వ తేదీనశ్రావణ పౌర్ణమి నాడు ముగుస్తుంది. శ్రీ అమర్నాథ్ దేవస్థానం బోర్డ్ కు చెందిన వెబ్ సైటుJKSASB.nic.in లో హెలికాప్టర్ టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. (NSD)

-----------------

VP-PRERNA STHAL:

పార్లమెంట్ భవన సముదాయంలో కొత్తగా నిర్మించిన ప్రేరణ స్థలాన్ని ఉపరాష్ట్రపతిరాజ్యసభ చైర్మన్ జగదీప్ dhankadఈరోజు ప్రారంభించారు రాజ్యసభఉపాధ్యక్షుడు హరివంశ నారాయణ సింగ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, KirenRijiju, Ashwini Vaishnaw, Arjun Ram Meghwal L Murugan కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారురాజ్యసభ లోక్సభ సభ్యుల అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గొప్ప నాయకులుస్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు ఒకే చోట నివాళి అర్పించేందుకు వీలుగా ఏర్పాటు చేసినప్రేరణ స్థలాన్ని ఉపరాష్ట్రపతి ప్రారంభించడంతో ఇకపై నాయకులు సందర్శకులు వివిధమహనీయులకు శ్రద్ధాంజలి ఘటించే ఏర్పాటు జరిగింది. ఈ మహనీయుల జీవిత గాథలనుసందేశాలను సందర్శకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందుబాటులో

ఉంచనున్నారు.దేశంలో గొప్ప విప్లవకారులు ఆధ్యాత్మికవేత్తలు సాంస్కృతిక నాయకులు మొదలైన వారివిగ్రహాలు ఒకే చోట ఉండాలన్న లక్ష్యంతో ప్రేరణ స్థలాన్ని నిర్మించినట్లు లోక్సభస్పీకర్ ఓమ్ బిర్లా తెలియజేశారు. (NSD)

-----------------

BAKRID:

ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ ఉల్ అజా పండుగ త్యాగానికి ప్రతీన అనిరాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. శాంతి సౌభ్రాతృత్వం సామాజిక సామరస్య సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని అంటూ రాష్ట్రపతి మానవాళికి నిస్వార్థంగా సేవ చేయాలనిపండగ సంకేతాన్ని తెలియజేస్తుందన్నారు. కాగా, బక్రీద్ పండుగ సందర్భంగా ఒక సందేశం ఇస్తూ ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్ కడ్, పండుగ సందర్భంగా ప్రజలు సమైక్యత, కరుణ, సంఘీభావం అనే వ్యక్తిగత సామాజిక విలువల గురించి ఆలోచన చేయాలని అన్నారు.ఈదుల్ అజా పండుగ సమాజంలో ఉన్న సామరస్యాన్ని మరింత పటిష్టం చేస్తుందని ప్రధానమంత్రినరేంద్ర మోదీ అన్నారు. అందరూ సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ఆయన తన సందేశంలోఆకాంక్షించారు. (NSD)

-----------------

CRICKET:

మహిళ క్రికెట్లో భారత సౌతాఫ్రికా దేశాల మధ్య మూడు మ్యాచ్ల వన్డే క్రికెట్ సిరీస్లో మొదటి మ్యాచ్ లో భారత్ 143 పరుగుల తేడాతో విజయం సాధించింది. బెంగళూరులో నిన్న జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచిన భారత జట్టు ముందు బ్యాటింగ్ చేసి, 266 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. బదులుగా సౌత్ ఆఫ్రికా జట్టు 122పరుగులకే అల్ అవుట్ అయింది. భారత జట్టులో స్మృతి మంధన 117 పరుగులు చేయడం విశేషం. కాగా, దక్షిణాఫ్రికా జట్టు 3 వన్డే మ్యాచ్లతో పాటు ఒక టెస్ట్ మ్యాచ్ లోను, మూడు టి20 మ్యాచ్ లోనుభారత జట్టుతో తలపడుతుంది. (NSD)

-----------------

SIKKIM EVACUATION:

సిక్కిం లో భారీ వర్షాలు వరదలకారణంగా చిక్కుకునిపోయిన 1200 మందికి పైగా పర్యాటకులను ఈరోజు బయటకు తీసుకువచ్చేందుకు పాలన యంత్రంగా ప్రయత్నం చేస్తోంది, అనేక చోట్ల రహదారులు మూసుకుని పోయాయి సరిహద్దు రహదారుల సంస్థఅవిశ్రాంతంగా పనిచేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకుకృషి చేస్తోంది. 15 మంది విదేశీ పర్యాటకులతో సహా 1200 మందికి పైగా పర్యటకులు సిక్కిం లోని లాచింగ్ ప్రాంతాల్లో చిక్కుకుని పోయారు. (NSD)

-----------------

PM-MANN KIBAAT :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తన మనసులోని భావాలను దేశప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 111వ ఎపిసోడ్ ఈ నెల 30వ తేదీన ఆకాశవాణిద్వారా ప్రసారమవుతుంది. ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాతఇదే తొలి మన్ కీ బాత్ కార్యక్రమం. ప్రజలు తమ సలహాలు, సూచనలనుఈ నెల 28 లోగా టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800కు ఫోన్ చేసి గాని, నరేంద్ర మోదీ యాప్- మై గొవ్ ఫోరమ్, ఇతర వేదికలద్వారా తెలియజేయవచ్చు. (NSD)

-----------------

FAKE NEWS:

అగ్ని పథ్ పథకాన్ని సైనిక్ సమ్మాన్పథకంగా పేరు మార్చి మళ్ళీ అమల్లోకి తెచ్చారని వచ్చిన వార్తలుఅసత్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది, ఈ మేరకు వాట్సాప్ లో ప్రచారంలోకివచ్చిన సమాచారం తప్పని, అగ్ని పథ్ పథకాన్ని పేరు మార్చి అమలు చేస్తున్నారన్న మాట వాస్తవం కాదనీ ప్రభుత్వం చెప్పింది. డ్యూటీ కాలాన్ని ఏడేళ్ళకి పెంచారనీ, 60 శాతం పెర్మనెంట్ స్టాఫ్ ని నియమిస్తారని, వేతనం పెంచుతారనడం నిజం కాదని, అది అసత్యమనిప్రభుత్వం స్పష్టం

చేసింది. అగ్ని పథ్ పథకాన్ని మార్చేవిషయమై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని పత్రికా సమాచార కార్యాలయంతెలియచేసింది. (NSD)

-----------------